APTEL/RNI/2025/65981

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

POLITICAL NEWS9 (PN9TV) | NVR tv ప్రతి మాట జనం కోసం | NAMA BORADCASTING PVT. LTD. | BHARAT TELUGU TV | N99 TV తెలుగు న్యూస్

సంపుటి : 04 సంచిక : 261 శనివారం 26 జులై 2025 సంపాదకులు : నామ వినోద్ పేజీలు 10 వెల 5 రూ | పబ్లిషర్స్ : హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్,

## రాజ్యసభ ఎంపీగా

### కమల్ హాసన్ ప్రమాణస్వీకారం




**తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్**
**జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక**
**ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్

# మోదీ విదేశీ పర్యటనలు..

## మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు



వివరాలు 2 లో

**ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు**
**ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు**
**రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.

## యూట్యూబ్‌లో చూసి

### ఆహార నియమాలు పాటించి యువకుడు మృతి




**తమిళనాడులోని కొలాచెల్ ప్రాంతంలో విషాదం**
**మూడు నెలలుగా యూట్యూబ్ ఛానళ్లను అనుసరిస్తూ కఠిన ఆహార నియమాలు**
**ఆహారం తీసుకోకుండా నీరు, పళ్ల రసాలు మాత్రమే తాగుతున్నాడని చెప్పిన కుటుంబ సభ్యులు**

బరువు తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించిన పదిహేడేళ్ల యువకుడు శక్తిశ్వరన్ మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన తమిళనాడులోని కొలాచెల్ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు కేసు

## ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా

### పెట్టుబడులకు సానుకూల సంకేతాలిచ్చిన భారత్



వివరాలు 2 లో

## సభా కార్యక్రమాలకు సహకరించండి.

## అఖిలపక్షంలో కోరిన స్పీకర్



వివరాలు 2 లో

## కరోనా సమయంలో

### ఏ ఒక్క పథకాన్ని కేసీఆర్ ఆపలేదు: కేటీఆర్



ముఖం బాగాలేక అద్దం పలగ్గొట్టుకున్నట్టు రేవంత్ తీరు ఉన్నదని విమర్శించారు. కామారెడ్డి లింగంపేట్ ఆత్మగౌరవ గర్జన సభలో పాల్గొని మాట్లాడారు. ‘పాలించేటోనికి దమ్ముంటే ఆదాయం, సంపద పుడుతుంది. కరోనా సమయంలో ఏ ఒక్క పథకాన్ని ఆపలేదు. అంబేద్కర్ జయంతి నాడు సాయిలు అన్నకు జరిగిన అవమానం తెలంగాణ ఉద్యమకారులకు, దళిత సమాజానికి జరిగిన అవమానం. ఈ దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని తప్పకుండా గద్దె దించి తీరుతాం’ అని ఫైర్ అయ్యారు.

# తెలంగాణ కులగణన

## దేశానికి రోల్‌మోడల్ అని రాహుల్




వివరాలు 2 లో

## హైదరాబాద్ మెట్రో ఫేస్-2పై

### కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం.. కిషన్ రెడ్డి ఆరోపణలు



వివరాలు 2 లో

హైదరాబాద్ మెట్రో ఫేస్-2 ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇటీవలే డిపీఆర్ కేంద్రానికి చేరినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మెట్రోపై సరైన అవగాహన లేకుండా మాట్లాడుతోందని ఆయన విమర్శించారు. మెట్రో లైన్ల

## భారీ వర్షాలు..


### మత్స్యకారులు వేటకు వెళ్లకండి: అనిత

కోస్తాంధ్రలో ఆదివారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు సోమవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 18004250101 నంబర్లకు కాల్ చేయాలన్నారు.



# డ్రోన్ మిసైల్ ప్రయోగంపై

## సీఎం చంద్రబాబు హర్షాతిరేకాలు





కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు.

వివరాలు 2 లో

## బంగాళాఖాతం వాయుగుండం..

### ఏపీలో భారీ వర్షాల హెచ్చరిక..!



వివరాలు 2 లో

పొలిటికల్ పవర్ — సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in, e-mail : politicalpower2021@gmail.com
శనివారం 26 - జులై - 2025

# యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించి యువకుడు మృతి

బరువు తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించిన పదిహేడేళ్ల యువకుడు శక్తిశ్వరన్ మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన తమిళనాడులోని కొలాచెల్ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. శక్తిశ్వరన్ గత మూడు నెలలుగా పలు యూట్యూబ్ ఛానళ్లను అనుసరిస్తూ కఠినమైన ఆహార నియమాలు పాటించినట్లు పోలీసులు గుర్తించారు. అతను ఆహారం తీసుకోకుండా కేవలం నీరు, పళ్ల రసాలు మాత్రమే తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు విచారణలో తెలిపారు.శక్తిశ్వరన్ ఆహార నియమాలు పాటించే ముందు వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోలేదని తల్లిదండ్రులు పోలీసులకు వెల్లడించారు. కేవలం యూట్యూబ్ వీడియోల్లోని సూచనలనే అతను పాటించాడని వారు తెలిపారు. బరువు తగ్గడానికి వ్యాయామం కూడా చేస్తున్నాడని, కొన్ని మాత్రలు వాడుతున్నాడని చెప్పారు.గురువారం నాడు శక్తిశ్వరన్ ఒక్కసారిగా ఊపిరి ఆడక ఇంట్లో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతని మృతికి గల కారణాలు తెలుసుకోవడానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు.కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది.
ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డ్రోన్ మిసైల్ ప్రయోగంపై సీఎం చంద్రబాబు హర్షాతిరేకాలు


కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు.
అమరావతి, జులై, 25: కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో %ఖూాఎ%-లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. %ఖూా+వీ-ఎ%3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు.

# అప్పుడు తప్పుచేశా, ఇప్పుడు సరిదిద్దుకుంటున్నా: రాహుల్ గాంధీ

తెలంగాణ కులగణన దేశానికి రోల్‌మోడల్ అని రాహుల్ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఇది తన శపథమని అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థ్యం అందరికీ రావాలని, తమ శక్తిని తాము తెలుసుకోకపోవడమే కొందరి సమస్య అని అన్నారు.న్యూఢిల్లీ: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పదమేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన భాగిదారి న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఒకసారి వెనక్కి తిరిగి చూసినప్పుడు తాను ఓ తప్పు చేశానని అర్థమవుతోందని అన్నారు. ఓబీసీల హక్కులను రక్షించాల్సిన విధంగా రక్షించలేదని, అప్పట్లో ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయనని పేర్కన్నారు.మీ (ఓసీసీలు) చరిత్ర, మీ సమస్యలను కొంచెం ముందుగానే తెలుసుకుని ఉన్నట్లయితే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడిని. అది కాంగ్రెస్ పార్టీ తప్పుకాదు, ముమ్మాటికీ నా తప్పే. ఇప్పుడు ఆ తప్పును సరిచేసుకునే ప్రయత్నం చేస్తున్నాం' అని రాహుల్ అన్నారు.తెలంగాణ రోల్‌మోడల్‌తెలంగాణ కులగణన దేశానికి రోల్‌మోడల్ అని రాహుల్ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఇది తన శపథమని అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థ్యం అందరికీ రావాలని, తమ శక్తిని తాము తెలుసుకోకపోవడమే కొందరి సమస్య అని అన్నారు. దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? ఎవరు రాశారు? అని ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర ఉందని ఆరోపించారు. ఓబీసీలు అన్నిరంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారని రాహుల్ నిలదీశారు. అదానీ ఓసీసీనా, మీడియారంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుంది? అని ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్యదే కీలక పాత్ర అని, ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయని అన్నారు. బీజేపీ నేతలు ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రాంతీయ భాషలు ముఖ్యమేనని, ఇంగ్లీషూ ముఖ్యమేనని చెప్పారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# పరవళ్లు తొక్కుతున్న గౌరీ గుండాల జలపాతం

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా సబితం గ్రామంలోని గౌరీ గుండాల జలపాతం పరవళ్లు తొక్కుతోంది. రాష్ట్రంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు కారణంగా జలపాతానికి భారీగా వరద నీరు చేరుతోంది. దట్టమైన పచ్చని కొండల మధ్య ప్రవహిస్తూ.. చాలా ఎత్తు నుంచి కిందికి దుముకుతున్న నీటి ప్రవాహం సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సమీప జిల్లాల నుంచి జలపాతం అందాలను వీక్షించేందుకు సందర్శకులు వెళ్తున్నారు. జలపాతం సబితం గ్రామానికి 5 కి.మీ. దూరంలో ఉంది.



# హైదరాబాద్ మెట్రో ఫేస్-2పై కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం.. కిషన్ రెడ్డి ఆరోపణలు

హైదరాబాద్ మెట్రో ఫేస్-2 ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇటీవలే డీపీఆర్ కేంద్రానికి చేరినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మెట్రోపై సరైన అవగాహన లేకుండా మాట్లాడుతోందని ఆయన విమర్శించారు. మెట్రో లైన్ల నిర్వాహణ, నష్టాల భర్తీ, గతంలో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థకు రెండో దశ బాధ్యతలు అప్పగిస్తారా లేక కొత్త సంస్థతో సమన్వయం ఎలా ఉంటుందనే వివరాలను రాష్ట్రం కేంద్రానికి తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు.
కేంద్రం హైదరాబాద్ మెట్రో విషయంలో రాష్ట్రానికి సహకారం, నిధులు అందించడానికి సిద్ధంగా ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసేందుకు మోడీ సర్కార్ సన్ముఖంగా ఉందని ఆయన వెల్లడించారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారం ఇంకా అందించాల్సి ఉందని, ముఖ్యమంత్రికి మెట్రోపై సరైన అవగాహన లేదని ఆయన విమర్శించారు.
రాష్ట్ర అంశాలను తాను పలుమార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లానని కిషన్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి వేసే అనవసర ప్రశ్నలకు తాను సమాధానాలు ఇచ్చానని, కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ అవగాహన కుదిరినట్లు ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ కేసీఆర్‌ను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.
బీజేపీ నేతలైన బండి సంజయ్, ఈటల రాజేందర్ విషయంలో పార్టీ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేస్-2 ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, స్పష్టత అవసరమని ఆయన పేర్కొన్నారు, ఈ వివాదం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.

# బంగాళాఖాతం వాయుగుండం.. ఏపీలో భారీ వర్షాల హెచ్చరిక..!

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వాయుగుండంగా బలపడి, ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలకు కారణమవుతోంది. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలో పిడుగులతో కూడిన వర్షాలు నమోదవుతున్నాయి. ఈ వాయుగుండం ఉత్తర బంగాళాఖాతంలో కేంద్రీకృతమై, వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 48 గంటల్లో ఇది పశ్చిమ బెంగాల్, ఒడిశా ఉత్తర ప్రాంతాల వైపు కదిలే సూచనలు ఉన్నాయి.ఈ వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్రలో ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి సమీక్ష నిర్వహించారు. వాయుగుండం ఈ సాయంత్రానికి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరం దాటే అవకాశం ఉందని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని ఆమె తెలిపారు. మత్స్యకారులు సోమవారం వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని, గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గండ్లు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 1800-4250101 టోల్ ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని వంగలపూడి అనిత విజ్ఞప్తి చేశారు.

# సభా కార్యక్రమాలకు సహకరించండి.. అఖిలపక్షంలో కోరిన స్పీకర్

సోమవారం నుంచి ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిపేందుకు కేంద్ర అంగీకరించింది. జూలై 21న పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి విపక్షాలు పలు అశాంలపై చర్చించాలని పట్టుబడుతున్నాయి.
%న్యూఢిల్లీ: పార్లమెంటు సభా కార్యక్రమాలు సజావుగా ముందుకు సాగని క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివిధ పార్టీల నేతలతో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా శుక్రవారనాడు తన ఛాంబర్‌లో సమావేశం జరిపారు. సోమవరం నుంచి సభా కార్యక్రమాలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు సభ్యులంతా సహకరించాలని స్పీకర్ కోరారు. గత ఐదు రోజులుగా సభ పదపదే వాయిదా పడుతుండటంతో స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన ప్రశ్నోత్తరాల సమయంలో డీకోరం ప్రాధాన్యతను గుర్తించాలని కోరారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కాగా, సోమవారం నుంచి ఆపరేషన్ సిందూర్ (%ూజూవతీఝఱశీఅ ంఱఅంశీశీతీ%)పై చర్చ జరిపేందుకు కేంద్ర అంగీకరించింది. జూలై 21న పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి విపక్షాలు పలు అశాంలపై చర్చించాలని పట్టుబడుతున్నాయి. బీహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), ఇండియా-పాకిస్థాన్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు, పహల్గాం ఉగ్రదాడి సహా పలు అంశాలు అధికార, విపక్షాల మధ్య వాగ్వాదానికి దారితీయడంతో చర్చా కార్యక్రమాలకు అంతరాయం కలుగుతూ వచ్చింది.వరుసగా నాలుగో రోజు కూడా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయానికి అంతరాయం కలిగింది. సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు బీహార్‌లో ఎన్నికల జాబితా రివిజన్‌పై చర్చించాలంటూ పట్టుబట్టారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాకూర్ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు. 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని, ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై మోదీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా జరుపుతున్న దాడి అని విమర్శలు గుప్పించారు.

# ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడులకు సానుకూల సంకేతాలిచ్చిన భారత్

ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో మరిన్ని పెట్టుబడుల కోసం భారత్.. చైనాకు సానుకూల సంకేతాలను పంపుతోంది. తాజాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో ఈ రంగానికి మరింత ఊపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.
న్యూఢిల్లీ, జూలై 25 : ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడులకు భారతదేశం సానుకూల సంకేతాలను పంపుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఇరుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేలా అడుగులు వేస్తున్నందున ఇది సాకారమయ్యే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్స్ తయారీలో చైనాది పైచేయి. చైనా ప్రస్తుతం ఈ రంగంలో 60% ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ క్రమంలో భారత్ కూడా ఎలక్ట్రానిక్స్ రంగంలో మరింత ముందుకు సాగాలని ప్రయత్నిస్తోంది. కావున చైనాతో కలిసి ముందుకు వెళ్లడం భారత్ కు ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు.తాజాగా, చైనీయులకు టూరిస్ట్ వీసాల పునఃప్రారంభ ప్రక్రియను భారత్ చేపట్టడం, భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇటీవల చైనా పర్యటన కారణంగా ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహపూర్వక వాతావరణం కనిపిస్తోంది. డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ చైనాకు చెందిన పలు సంస్థలతో భాగస్వామ్యాలను మరింత వేగవంతం చేస్తోంది. అటు, చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివోతో జాయింట్ వెంచర్ కూడా ముందుకు సాగుతోంది. అటు, ఫాక్స్‌కాన్ సంస్థ చైనీస్ కార్మికులను వెనక్కి పిలిపించడం అంశం కూడా భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమపై పెద్దగా ప్రభావం చూపదని చెబుతున్నారు. దీంతోపాటు, అరుదైన భూ అయస్కాంతాలకు సంబంధించిన దిగుమతి పరిమితులపై చైనా నుంచి సడలింపులు ఉంటాయని భావిస్తున్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో గల జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు. వారి వెంట డీఈవో రాము ఉన్నారు.



# వివరాలు సేకరిస్తున్న తహసిల్దార్ మరియు ఆర్ ఐ

మోసపోయిన యువతి
మస్కట్ లో అశ్వరావుపేట యువతి అష్ట కష్టాలు
ఏపీకి చెందిన ఏజెంట్ చేతిలో మోసపోయిన యువతి
అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న స్వదేశం రప్పించండి అని సెల్ఫీ వీడియో
కదిలిన అధికార యంత్రాంగం, చర్యలు తీసుకోనున్నట్లు తెలిపిన తహసిల్దార్

పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జులై 24భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట కు చెందిన కొయ్య



కావ్య యువతి మస్కట్ లో అష్ట కష్టాలు పడుతుంది. కావ్య డిగ్రీ తో పాటు బీఈడీ పూర్తి చేసింది. రెండు సంవత్సరాల క్రితం తండ్రి చనిపోవడం, దానికి తోడు తల్లి మేరి అనారోగ్య కారణాలు,ఆర్థిక సమస్యలు తోడవ్వగా, ఈ క్రమంలో ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా తాళ్లపూడి మండలానికి చెందిన పోలుదిండి వెంకటలక్ష్మి తో కావ్యకు పరిచయమే ఏర్పడింది. కావ్యను వెంకటలక్ష్మి మస్కట్ కు తను పంపిస్తానని మూడు లక్షల ఖర్చు అవుతుంది తాను భరిస్తాను అని తనకు తెలిసిన వారి వద్ద పనిచేస్తే 30000 నుంచి 40000 నెలకు ఆదాయం వస్తుందని నమ్మబలికింది. తన మాటలు విని కావ్య మూడు నెలల క్రితం మస్కట్ కు వెళ్ళింది. తీరా అక్కడికి వెళ్ళగా ఒక ఇంట్లో అని చెప్పి మూడంతస్తుల్లో ఏడు కుటుంబాల వారు పని చేయించుకుంటున్నారని అంతా కలిపి నెలకు 15000 మాత్రమే వస్తుందని, తనకు కామెర్లు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయని కనీసం వైద్యం కూడా చేయించడం లేదని, తనను ఎలాగైనా అశ్వరావుపేటకు



రప్పించవలసిందిగా రోదిస్తూ తల్లి మేరీకి సెల్ఫీ వీడియో పంపించింది. తల్లి మేరీ తమ కూతురిని ఎలాగైనా రప్పించాలని మీడియా మీడియా ముందు కన్నీటి పర్యంతమైంది. రంగంలోకి తహసిల్దార్ విషయం తెలుసుకున్న అశ్వరావుపేట తహసిల్దార్ రామకృష్ణ, ఆర్ ఐ తాటి కృష్ణ తో పాటుగా బాధితుల నివాసానికి చేరుకొని కావ్య తల్లి మేరీ వద్ద లిఖితపూర్వక వివరణ సేకరించి రికార్డును జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని తదుపరి చర్య లు కలెక్టర్ తీసుకుంటారని తెలియజేశారు.

# శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ పరిశీలన...

## బి ఆర్ ఎస్ మారబోయిన రవి యాదవ్..

శేరిలింగంపల్లి జూలై 25 పొలిటికల్ పవర్ న్యూస్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ శుక్రవారం పరిశీలించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పాఠశాలలో కనిపించిన చిన్న సమస్యలను తక్షణం పరిష్కరించడానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రతా లోపాలు కొన్ని తరగతి గదులలో అవసరమైన మరమ్మతులు విద్యార్థులకు సరైన సదుపాయాల అభావం రవి యాదవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్కూల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని.ఈ స్కూల్ సమస్యలను త్వరగా పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని స్కూల్ల శుభ్రత కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించడం అవసరమైన మరమ్మతుల కోసం జీహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని తెలిపారు







# పేద కార్మికుల సమస్యలను పరిష్కరించి... సంక్షేమ పథకాలు అందేలా చేయాలి...

## భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి జూలై 25 పొలిటికల్ పవర్ న్యూస్,పేద కార్మికుల సమస్యల పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రికి వినతి పత్రం అందించిన చైర్మన్ కే. లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.పేద కార్మికులు వర్కర్ల గురించి సంక్షేమ పరంగా సహాయం చేయాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి గారిని
కలిసి వారి సమస్యలను విన్నవించిన జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. భవన నిర్మాణ కార్మికులు మరియు పేద కూలీలు, కార్మిక వర్కర్లకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా సహాయపడాలని కోరారు. కార్మికులు, పేదలకు కూలీలను అన్ని విధాల ఆదుకోవాలని బీసీ ఫెడరేషన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మిక శాఖ మాత్యులు వివేక్ గారికి మేమోరాండం సమర్పించడం జరిగింది. పేదలైన భవన నిర్మాణ కార్మికులు, కూలీలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.
భవన నిర్మాణ కార్మికులు కూలీల డిమాండ్స్ కు పరిష్కారం చూపాలి..



01. డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని అన్ని విధాల సహాయ పడాలని కోరడం జరిగింది.
2. విద్య విషయంలో పేదలకు కార్మిక సోదర సోదరీమణుల వారి పిల్లలకు హాస్టల్లో సీట్లు కేటాయించి ఉచిత విద్య నేర్చుకునే విధంగా సహాయం చేయాలని పేర్కొనడం జరిగింది.
3. వైద్యం విషయంలో ఇన్సూరెన్స్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధిలో ఉన్న వర్కర్స్ కు హాస్పిటల్స్ లో చికిత్స చేసుకోవడానికి సహాయ పడాలని మనవి చేయడం జరిగింది.
4. విదేశీ విద్యలకు 20 లక్షల రుణం మంజూరు చేయాలని కోరడం జరిగింది.
5. సంఘాలకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సంక్షేమం దృష్టితో సహాయ పడాలని కోరడం జరిగింది
6. గర్భిణీ స్త్రీలకు కాన్పు ఖర్చుల కింద లక్ష రూపాయలు కేటాయించాలని పేర్కొనడం జరిగింది
7. యాక్సిడెంట్లో మరణించిన కార్మికులకు 10 లక్షల సాయం అంబులెన్స్ ఖర్చులు కూడా భరించాలని కోరడం జరిగింది .
8. ప్రమాదం జరిగి ప్రాణం కోల్పోయినప్పుడు లేదా కాలుచేయి అవయవ లోపం జరిగిన కూడా అన్ని విధాల సహాయం చేయాలని కోరడం జరిగింది.

అవసరం ఉన్నంతవరకు పేదలైన కార్మికులకు వర్కర్స్ కు సహాయ పడాలని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మాజీ డిఎస్పి పోలీస్ బంటు రాములు, అనంతయ్య కుమార్ యాదవ్, కార్యదర్శి మేకు నరే ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి కిషన్, సలహాదారు అనంతయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కిష్టయ్య గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ప్రదీప్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్మిక సోదరులు కలిసి మెమొరండం అందచేశారు

# రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి.

## - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000/- మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000/- పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహ ప్రాంగణంలో ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల ఎమ్మార్పీఎస్ నాయకులు దండు శ్రీనివాసులు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగయ్య మాదిగ మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000/- నుండి రూ 6000/- వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000/- నుండి 4000/- పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000/- పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 13నలో హైదరాబాదులో జరిగే చేయూత పెన్షన్ దారుల వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మండలాల నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ గాలింపు శ్రీను మాదిగసోంబాబు మాదిగ, గట్టు స్వామిమాదిగ, కృష్ణా మాదిగ, జానకి రాముడు మాదిగ,
మొలకలపల్లి పరశురాముడు మాదిగ, కిషోర్ మాదిగ శివ మాదిగ, మొగులన్న మాదిగ, వృద్దులు తదితరులు పాల్గొన్నారు




# సినిమా కు టికెట్ రేట్లను పెంచుతున్నారే.. రైతు పంటకి గిట్టుబాటు ధర ఇవ్వరా

పొలిటికల్ పవర్ %ం% ఎన్ వి ఆర్ టి వి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో ఎర్ర నాగరాజు రెడ్డి ! సంవత్సర కాలం రైతన్న ఎండనక, వాననక కష్టించి పండించిన పంట కు ఏనాడైనా రేటు పెంచారా..? కనీసం గిట్టుబాటు ధర కల్పించారా..? సంపద సృష్టిస్తాం అనే దగ్గర నుంచి రాష్ట్రన్ని అమ్మాలి అనే వరకూ వచ్చింది కూటమి ప్రభుత్వ పాలన. తాగునీటిని, రాష్ట్ర ఖనిజ సంపదను కూడా తాకట్టు పెట్టి మరీ ఒక లక్షా 82 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. సూపర్ సిక్స్ లో కానీ 143 హామీలలో కానీ ఏ ఒక్క పథకం పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. 13 నెలల కాలంలో ఒక్క కొత్త పెన్షన్ అయినా ఇచ్చారా..? ఒక్క కొత్త రేషన్ కార్డు అయినా మంజూరు చేశారా..? గ్యాస్ బండలు 13 నెలల కాలంలో ఇచ్చింది ఒక్కటి, అది కూడా సగం మందికి రాలేదు. తల్లికి వందనం గత ఏడాది డబ్బులు అసలు ఇవ్వలేదు., ఈ ఏడాది ఆరాకొరా గా ఇచ్చారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు చెల్లించటం లేదు..? ఫ్రీ బస్సు ఊసే లేదు. ఆడబిడ్డ నిది నెలకు 1500 ఏమైంది..? నిరుద్యోగభృతి నెలకు మూడు వేలు ఏమైంది..? రైతు భరోసా 20 వేలు ఇస్తామన్నారు.. గత ఎడాది ఇవ్వలేదు, ఈ ఏడాది ఇవ్వలేదు. 50 ఏళ్ళకే పెన్షన్ ఏమైంది..? ఇరవై లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి..? ఇంటికో పరిశ్రమ.. ఇంటికో పారిశ్రామీకవేత్త అన్నారు.. ఏమైంది..? కార్పొరేషన్ లోన్లు ఏమయ్యాయి..? కాలనీ ఇళ్ళు లేనట్లేనా..? ఇళ్ల స్థలాలు ఏమయ్యాయి..? గుంటలు లేని రోడ్లు అన్నారు.. మీకు కనబడటం లేదా మన రోడ్లు ఎలా ఉన్నది..? జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే కాలర్ పట్టుకొని అడగమన్నారు మంత్రి లోకేష్..! ఇంతవరకు జాబ్ క్యాలెండరు ఎందుకు రిలీజ్ చేయలేదు..? ఆటో, రజక, నాయీ బ్రాహ్మణ, టైలరింగ్ వారికి ఆర్థిక సాయం ఏది..? మత్సకార భరోసా.. చేనేతలకు నేతన్న నేస్తం ఎప్పుడు ఇస్తారు..? కరెంటు బిల్లులు తగ్గిస్తాను అని చెప్పి 18 వేల కోట్ల రూపాయలు భారం మోపింది నిజం కాదా..? ప్రభుత్వ బడులను భ్రష్టు పట్టిస్తూ, కనీసం వారికి



నాన్యమైన భోజనం కూడా పెట్టలేని స్థితి లో ఉన్నది మీరు కాదా..? పోనీ మీరు చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా..? అభివృద్ధి లేదు.. సంక్షేమ పథకాలు లేవు.. అప్పులు మాత్రం ఫుల్. ఇది కూటమి ప్రభుత్వం నిర్వాకం..! ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు..! ఇవేమి చేయకుండా సూపరిపాలన అంటూ డబ్బా కొట్టుకొన్నంత మాత్రాన ప్రజలకు వాస్తవాలు తెలియదు అని అనుకొంటున్నారు మీరు..!! రాబోయే రోజుల్లో ప్రజలే మీకు గుణపాఠం చెప్తారుపరసా శ్రీనివాసరావు ( బాబు) వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు 7వ వార్డు కౌన్సిలర్ తిరువూరు



# వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ లో నకిలీ పట్టాలు తయారు చేస్తున్న ముఠాను చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులు

పొలిటికల్ పవర్ పిఎన్9 టీవీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్!! బద్వేలులో నకిలీ పట్టాలు తయారు చేసే ముఠా అరెస్టు.మీడియా ముందు హాజరు పరచిన పోలీసులు...13 మందిపై కేసు నమోదు... 9 మంది అరెస్ట్...పరారీలో మరికొంతమంది ఉన్నట్టు వెల్లడించిన అధికారులునకిలీ పట్టాలు , అనుబంధ ఫారాలు , పాసుబుక్కులు , రెవిన్యూ అధికారుల సీళ్లతో పాటు స్టాంపులు స్టాంప్ పేపర్లు మరికొన్ని వస్తువులను .. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు





# జులై 26-27 న అశ్వారావుపేటలో జరగనున్న సిపిఐ 3 వ జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వారావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూలై 242025 జులై 26,27 తేదీలు శ్రీ శ్రీ కళ్యాణ వేదిక- అశ్వరావుపేట సోదరి, సోదరులారా!1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించింది. వందేళ్ల సుదీర్ఘ పోరాటల చరిత్ర కలిగి ఈ దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైన పాత్రను సిపిఐ నిర్వహిస్తుంది.దేశ జాతియోధ్యమ పోరాటంలో విరోచితమైన పాత్రను భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగున్నర వేల మంది అమరుల ప్రాణత్యాగంతో తెలంగాణను భరత్ లో విలీనం చేసిన చరిత్ర సిపిఐది. ఒక్క తెలంగాణలోనే నాటి సాయుధ పోరాటంలో తర్వాత పోడు, ప్రభుత్వ బంచారాయి భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐదే ప్రధాన పాత్ర. ఆధునిక భారతదేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర వహించింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలు చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా అశ్వరావుపేట - శ్రీశ్రీ కళ్యాణ వేదిక ( కా" మియా జానీ నగర్, కా " పోటు ప్రసాద్ కా" బందెల నర్సయ్య, కా " ఏపూరి బ్రహ్మం, కా " యార్లగడ్డ భాస్కరరావు మెమోరియల్ హాల్ ) నందు 2025 జూలై 26, 27 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడమైనది. నూతన జిల్లా ఏర్పడిన ఈ పదేళ్ల కాలంలో సిపిఐ ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాల నిర్వహించింది భూమి సమస్య ప్రధానంగా ఉన్న ఈ జిల్లాల్లో గిరిజన, గిరిజ నేతర పేదల చేతుల్లో ఉన్న భూములకు భద్రత కావాలని, పోడు సాగు చేసుకుంటున్న పేదలకు పత్రాల ఇవ్వాలని వేలాది మందిని సమీకరించింది. మిలిటెంట్ పోరాలు నిర్వహించింది. ఈ జిల్లా సాగునీటి రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికయుతమైన పోరాటాలు చేసిన దశాబ్దాల చరిత్ర సిపిఐది. సాగునీటి కోసం జిల్లా రైతాంగం పడుతున్న ఇబ్బందులకు గుర్తించి గోదావరి జలాలను ఈ జిల్లా కు మళ్ళిచడం ద్వారా ఈ ప్రాంత భూములను సస్యశ్యామలం చేసేందుకు సిపిఐ నిరంతరం కృషి చేస్తుంది. సింగరేణి, కేటీపీఎస్, బిపిఎల్, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎండిసి, నవభారత్ తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్యవర్గానికి అండగా నిలిచింది. వారి హక్కుల సాధనలో, పరిశ్రమ పురోగతిలో సిపిఐ తన ప్రజా సంఘాలు ఎనలేని కృషిని కొనసాగుస్తున్నాయి. జిల్లాలో లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గాన్ని, వ్యవసాయ కార్మికులను, రైతులను, యువజన, విద్యార్థి, సమర శీల పోరాటాలను ఈ జిల్లాలో సిపిఐ నిర్వహిస్తోంది.

భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం, సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం 2025 జూలై 26 27 తేదీలలో అశ్వరావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుంది. ఆశ్వరావుపేట ప్రాంతం ప్రజా పోరాటాలకు, భూ పోరాటాలకు, ప్రగతిశీలా భవాలకు పెట్టింది పేరు. జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రతినిధులకు స్వాగతం పలికి మహాసభల జయప్రదానికి మనసారా చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ భాష, అశ్వరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాహుల్ ,సిపిఐ అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్,సయ్యద్ రజ్వి మరియు సిపిఐ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రక్షణ సమితి టిఆర్ఎస్ (డి) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు డాక్టర్ యం యస్ చిన్ని

పొలిటికల్ పవర్ ఎన్ 99 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో పి రవి కిరణ్. ఈరోజు నన్నుగౌరవించి తెలంగాణ రక్షణ సమితి టి ఆర్ ఎస్ (డి)( డెమొక్రటిక్)ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా నియమించి పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులైన నరాల సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు అప్పగించిన భాద్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రజల మన్ననలు పొందుటకు శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను నాకు సహాయ సహకారాలు అందించిన సహోదరులు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్,వినోద్,రవికిరణ్,జోసెఫ్ లకు ధన్యవాదాలు.. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం . పాలేరు సత్తుపల్లి మధిర వైరా నియోజకవర్గాల పార్టీ పూర్తి బాధ్యతలను డాక్టర్ యం యస్ చిన్నికి అప్పగించడం జరిగిందని తెలియజేశారు










# అద్భుతమైన వాదనలు- అనుకూలమైన ఫలితాన్ని నిర్ధారించింది

## ఎస్.సుమన్ ప్రభుత్వ న్యాయవాది హైకోర్టు



పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో బాజ శేఖర్ తెలంగాణ హైకోర్టు కోడ్ నెంబర్ 3. కొద్దిసేపు క్రితం వెల్లడించారు. సీనియర్ న్యాయమూర్తులు మరియు శ్రీ జస్టిస్ శ్యామ్ కౌశి, మరియు నందికొండ నర్సింగరావు, వారి యొక్క డివిజన్ బెంచ్ ధర్మాసనం లో శుక్రవారం రోజు అనగా తేదీ 25 7 20 25 నాడు ఒక ముఖ్యమైన జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా డబ్ల్యూపి నెంబర్.26042 అఫ్ 2024తోపాటు సుమారు 300 కేసులు కమ్యూటెడ్ వాల్యూ పెంచనర్స్ సంబంధించి పిటిషనర్ తరపున సీనియర్ కౌన్సిల్ సురేందర్ రెడ్డి మరియు ఇతర సీనియర్ కౌన్సిల్స్ తమ వాదనలు వినిపించగా ప్రభుత్వం తరపునుండి ట్రెజరీ అండ్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తరపున ప్రభుత్వ న్యాయవాది ఎస్.సుమన్, ఈ కేసు విషయంలో తన నైపుణ్య సమగ్రమైన వాదనలను సమర్పించారు. ప్రభుత్వ ప్రయోజనాలను సమర్థవంతంగా కాపాడారు. గత సంవత్సరం నుండి ఇరువురి వాదనలు విన్న కోర్టు ప్రభుత్వ తరపు నుండి వాదనలు వినిపించిన ఎస్.సుమన్ ను, ఏకీభవించి తుది తీర్పు గౌరవ హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఆయన నిశితమైన వాదన అనుకూలమైన ఫలితాన్ని నిర్ధారించింది. సంక్లిష్టమైన చట్టపరమైన సమస్యలను పరిష్కరించడంలో ఆయన నైపుణ్యాన్ని నొక్కి చెప్పింది."
"కమ్యూటెడ్ వాల్యూ పెన్షన్ కేసులో శ్రీ ఎస్.సుమన్ యొక్క అద్భుతమైన వాదనలు ప్రభుత్వానికి అద్భుతమైన విజయాన్ని సాధించాడు. ఆయన సమగ్రమైన తయారీ మరియు నైపుణ్యం కలిగిన వాదనలు ప్రభుత్వ ప్రభుత్వాన్ని కాపాడాయి. ప్రభుత్వ న్యాయవాదిగా ఆయన అసాధారణ సామర్థ్యాలను ప్రదర్శించాయి.

# రాసిపెట్టుకో బ్రో.!

## హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలు మరో జూబ్లీ హిల్స్ అవ్వడం పక్కా..

శేరిలింగంపల్లి జూలై 25 పొలిటికల్ పవర్ న్యూస్.దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయ, కరోనా తర్వాతి కాలంలో - అంటే 2021 నుంచి 2025 మధ్య - ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.



**2000కు ముందు వందల్లో.. ఇప్పుడెంతో పైకి..** విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25-50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి.

**ఎలా పెరిగాయి ధరలు.?** రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి.

**శంషాబాద్ పరిధిలో భవిష్యత్తు!** వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి.

**అభివృద్ధి పై స్పెషల్ ఫోకస్..** ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. నాగోల్ నుంచి ఆరంఘర్ మీదుగా విమానాశ్రయం వరకు మెట్రో రైలు విస్తరణ (లైన్ 2ఏ) ప్రతిపాదించబడింది. రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు భవనం నిర్మాణం జరుగుతోంది. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్‌గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్‌కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది.

# కడప నగరంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు సహ ఉద్యోగికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తోటి ఉద్యోగులు




పొలిటికల్ పవర్ %ఇ% పీ ఎన్ 9టీవీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్ ! ఈరోజు కడప పట్టణం నందు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు సహ ఉద్యోగి అయిన దేవిక కి డెవలప్మెంట్ ఆఫీసర్ రంగనాథ్ రెడ్డి . మరియు శివ శంకర్ రెడ్డి మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి .ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డాక్టర్ రంగనాథ రెడ్డి మేడం దేవిక కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆఫీస్ స్టాఫ్ అందరు కలిసి మిఠాయి పంచు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని మేడం దేవిక కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

పొలిటికల్ పవర్
శనివారం 26 - జులై - 2025

# భారతదేశానికి సుప్రీం కోర్టును మొదటి బౌద్ధ ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తండ్రికి వినాయకపూర్వకమైన నివాళులు

**వాగ్మారే అభిషేక్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి**

**రామకృష్ణ సూర్యభన్ గావాయి 30 అక్టోబర్ 1929 -26 జూలై 2015**



పొలిటికల్ పవర్ %ఢ% పి ఎన్ 9టీవీ ఎడిటర్ డెస్క్ హైదరాబాద్ ! ఒక భారతీయ రాజకీయ నాయకుడు సామాజిక కార్యకర్త దళిత ఉద్యమ సీనియర్ నాయకుడు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా గవై వర్గం వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు మరియు అధ్యక్షుడు ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్నారు మరియు ఈ పార్టీ ద్వారా ఆయన రాజకీయ మరియు సమాజిక రంగంలో అనేక రచనలు చేశారు రామకృష్ణ సూర్య భాను (దాదాసాహెబ్) గావాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో కూడా పనిచేశారు బీహార్ సిక్కం మరియు కేరళ అని మూడు రాష్ట్రాల గవర్నర్ గా కూడా చేశారు అలాగే పార్లమెంట్ ఉభయ సభ లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు రామకృష్ణ సూర్యబాన్ గావాయి వరుసగా 30 సంవత్సరాలుగా మహారాష్ట్ర శాసనమండలి సభ్యుడిగా ఉన్నారు ఆ కాలంలో ఆయన మహారాష్ట్రలోని శాసనమండలి స్పీకర్ డిప్యూటీ స్పీకర్ మరియు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. ఆయన అనేక సమాజిక పనులు కూడా చేశారు . రాజకీయ జీవితంసూర్యబాన్ గావాయి తన విద్యార్థి దశ నుంచే సామాజిక రాజకీయ ఉద్యమంలో చురుగ్గ పాల్గొన్నారు 1964 నుంచి 1994 వరకు వరుసుగా 30 సంవత్సరాలు మహారాష్ట్ర శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్యేగా ఉన్నారు ఆ కాలంలోఅయన 1968 నుంచి 1978 వరకు మహారాష్ట్ర శాసనమండలి డిప్యూటీ స్పీకర్ గా 1978 నుంచి 1982 వరకు శాసనమండలి స్పీకర్ గా పనిచేశారుఆ తర్వాత ఆయన రెండుసార్లు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా 12 డిసెంబర్ 1986 నుండి 20 డిసెంబర్1988 వరకు మరియు 20 డిసెంబర్ 1990 నుండి 17 జూలై 1991 వరకు పనిచేశారు రామకృష్ణ సూర్యబాన్ గావాయి పార్లమెంటు ఉభయ సభ సభ్యుడు 1998లో ఆయన అమరావతి లోక్ సభ నియోజకవర్గ నుంచి 12 లోక్ సభ ఎన్నికలలో గెలిచారు ఆయన మార్చి 10 1998 నుండి 26 ఏప్రిల్ 1999 వరకు లోక్ సభ నెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు మరియు ఆయన 3 ఏప్రిల్ 2000 నుండి 2 ఏప్రిల్ 2006 వరకు రాజ్యసభ సభ్యుడుగా ఉన్నారు రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అభ్యంతకరమైన ప్రకటన చేసినందుకు అరుణ్ శారీ రాసిన వార్షిప్పింగ్ పాల్స్ గాడ్ పుస్తకం పేజీలను చించి సభాలో విసిరారు రామకృష్ణ సూర్యభాన్ గావాయి మూడు రాష్ట్రాలకు గవర్నర్ గా పని చేశారుఆయన సిక్కం గవర్నర్ 13 జులై 2006 నుంచి 12 ఆగస్టు 2006 వరకు బీహార్ గవర్నర్ గా 22 జూన్2006 నుండి 9 జులై 2008 వరకు

కేరళ గవర్నర్ గా 11 జులై 2008 నుండి 7 డిసెంబర్ 2011 వరకు పనిచేశారు సామాజిక వృద్ధి ఆయన ఇండియా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు అప్పటి మా రాష్ట్ర ముఖ్యమంత్రి వసంత్ రావు నాయక్ అప్పటి శాసనిమండలి స్పీకర్ వి. ఎస్ పేజ్ సహకారంతో మహారాష్ట్ర రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ప్రారంబానికి రామకృష్ణ సూర్యబాన్ గావాయి పునాది వేశారు ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు మరియు 23 నవంబర్ 1980 న బ్యాంకాక్ లో జరిగిన ఓల్డ్ బౌద్ధ ఫిలోషిప్ సెంట్రల్ జనరల్ కౌన్సిలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

రామకృష్ణ సూర్యబాన్ గావాయి దళిత ప్రజల ప్రజల అభ్యున్నతికి గొప్ప కృషి చేశారు మరియు కులం మతం లేదా వర్గాల వివక్షను అనుసరించి తన సొంత కులానికి రాయితీలు ఇవ్వడం ద్వారా ఎప్పుడు దూరం చేయలేదు ఆయన నాగపూర్ కి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరక్ సమితి దీక్ష భూమి మరియు అమరావతి కి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువుల ప్రచారానికి అధ్యక్షుడు నాగపూర్ దీక్ష భూమి వద్ద స్తూపం నిర్మాణంలో ఆయన గణనీయమైన కృషి చేశారు. 1978లో షెడ్యూల్ కులాలకు మరియు షెడ్యూల్ తెగలకు కూడా అదే రాయితీలు ఇవ్వబడ్డాయి కానీ షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల నుండి బౌద్ధమతంలోకి మారిన నవ బౌద్ధులకు ప్రారంభ బౌద్ధులు ఈ రాయితీలు నీరకరించబడ్డాయి దీనికోసం రామకృష్ణ సూర్యభాన్ గావాయి ఢిల్లీలో బాట్ క్లబ్ లో 14 రోజులు ఉపవాసం ఉన్నారు ఆ సమయంలో ఇంగిరాగాంధీ ఆయనను సంప్రదించారు

వ్యక్తిగత జీవితం మరియు విద్య రామకృష్ణ సూర్యభాన్ గావాయి 30 అక్టోబర్ 1929న అమరావతి జిల్లాలోని దారాపూర్ లో జన్మించారు ఆయన తల్లి పేరు సారు భాయి మరియు తండ్రి పేరు సూర్యభన్ గవాయి ఆయన 1954లో నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి గ్రేట్యుయేషన్ పరీక్ష
లో ఉత్తీర్ణలయ్యారు 29 నవంబర్ 1959లో కమలాబాయి తో వివాహం చేసుకున్నారు వారికి ఇద్దరు కుమారులు ఇప్పుడు ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ గవాయి మరియు డాక్టర్ రాజేంద్ర గావాయి వైద్యుడు రాజకీయ నాయకుడు మరియు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (గావాయి) అధ్యక్షుడురిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పాల్గొనడం దాదాసాహెబ్ గైక్వాడ్ మరియు రామకృష్ణ సూర్యభాన్ గావాయి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీకి చెందిన రాజకీయ నాయకులు 1998లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుండి నలుగురు అభ్యర్థులు 12వ లోక్ సభ లో మహారాష్ట్ర నుండి మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఎన్నికయ్యారు వారిలో ఒకరు రామకృష్ణ సూర్యబాన్ గావాయి మిగిలిన ముగ్గురు 1)అడ్వకేట్ ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ 2).డాక్టర్ రాందాస్ అత్వలే 3).ప్రొఫెసర్ జోగేంద్ర కవాడేరామకృష్ణ సూర్యబాన్ గావాయి ఒక దళిత ఉద్యమకారుడు ఒక దళిత నాయకుడు 68 సంవత్సరాల వయసులో 25 జూలై 2015లో నాగపూర్ లోని కృష్ణ ఆస్పత్రిలో మరణించారుఅంబేద్కర్ ఉద్యమంలో ముందంజలో ఉన్న సమకాలీన నాయకుడూ రామకృష్ణ సూర్యభాన్ గావాయి వారిలో ఒకరు!! రాజ్యాంగం ఎస్సీ ఎస్టీ బీసీ దోపిడీకి గురైన, మైనారిటీ, శ్రామిక వర్గ సమాజానికి ఒక కవచం గౌరవనీయులైన భూషణ్ రామకృష్ణ గావాయి రూపంలో దేశానికి మొదటి బౌద్ధ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఇచ్చిన తండ్రికి వినయపూర్వకమైన నివాళులు!!

# వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానం

**గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే గ్రౌండింగ్ ప్రారంభించలేదో వారు వెంటనే నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి,**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని రామంతపూర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పై సిబ్బంది ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానమని తెలిపారు. పరిసరాలు






పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు సూచించారు. ఇండ్ల పరిసరాల్లో నిల్వనీరు, పాత టైర్లు, మరి ఏమైనా పాత వస్తువులు ఉంటే వాటిని తీసివేయాలని అలాంటి వాటివల్ల దోమలు పెరిగి సీజనల్ వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. మురుగు కాలువలు పారే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా ప్రజలకు పరిశుభ్రత గురించి తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఓ చిన్నారి డెంగ్యూ బారిన పడగా వారి ఇంటికి వెళ్లి పరిస్థితి ఎలా ఉందని తెలుసుకున్నారు. పాప ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన రిపోర్టులను చూశారు. ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరంఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని,రామంతపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. లబ్ధిదారులు నిర్మాణ ప్రక్రియ దశలవారీగా పూర్తి చేసిన వెంటనే ఫోటోలు అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. పేమెంట్లలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల



లబ్ధిదారులు ఎవరైతే గ్రౌండింగ్ ప్రారంభించలేదో వారు వెంటనే నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రాజెక్టు ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి విఠోభా, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్ గోపాల్ చారి ఎన్నిక



పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరోజర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు గా పెద్దమందడి మండలం సీనియర్ జర్నలిస్ట్ సూరంపల్లి గోపాల్ చారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా... మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఉంచి పదవి ఇచ్చినందుకు జిల్లా, రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, సమస్యలపై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ భవనాలు, ఇండ్ల స్థలాలు, వంటి సమస్యలపై కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని అన్నారు, అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా జర్నలిస్టుల నాయకులు, పలువురు నేతలు అభినందించారు.

# భర్తపై అలిగి మహిళ ఆత్మహత్య

మేడ్చల్ జిల్లా, నాగోలులో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. ఏలూరుకు చెందిన రాధిక (40), గుంటూరుకు చెందిన లలిత్‌కుమార్‌లు 2009లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. నాగోల్ సమీప ఇంద్రప్రస్థకాలనీలో తల్లిదండ్రులతో కలిసి నివాసముంటున్నారు. ఇల్లు మారే విషయంలో దీపాలు కొనే కోసం ఇద్దరి మధ్య గొడవ జరగడంతో ఆమె భర్తపై అలిగి స్కూటీపై ఇంటికి వెళ్లి ఉరేసుకుని చనిపోయింది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు



# ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అండ్ హొటల్ ను ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్,:

పొలిటికల్ పవర్ న్యూస్ శ్రీరంగాపూర్ రిపోర్టర్ శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కంబలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్యూరిఫైడ్ వాటర్ %ఢ% హొటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసి శ్రీరంగపురం ఎస్సై రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ కుటుంబ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, యువకులు, మల్లేష్ యాదవ్, పంచాయితీ సెక్రెటరీ ఆంజనేయులు, మేకల రాజ్ కుమార్, మేకల అశోక్, మధు,వెంకటేష్, రవి, ఆనంద్, హరీష్, శీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర ప్యూరిఫై వాటర్ వాళ్లు శుక్రవారం రోజు గ్రామ ప్రజలకు వాటర్ ని ఫ్రీ గా అందించడం జరిగింది.



POLITICAL NEWS9 (PN9TV) NVR tv పొలిటికల్ పవర్ సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక Cell : 7780443591, www.politicalpower.in, e-mail : politicalpower2021@gmail.com BHARAT TELUGU TV N99 తెలుగు న్యూస్



# పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు కాపు జేఏసీ వినతిపత్రం అందజేసిన కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్ కాపునేతలు








పొలిటికల్ పవర్ %ఒ% భారత్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో యర్ర నాగరాజు రెడ్డి

కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్,కాపు జేఏసీ ప్రతినిధులు కాంగ్రెస్ తోనే కాపులకు న్యాయం ు వైఎస్ షర్మిలకాపుల సమస్యలపై ఇటీవల ప్రతిపాదించిన 12 తీర్మానాలను కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ వైయస్ షర్మిల కు కాపుల సమస్యలను వివరించి చెప్పగా వైయస్ షర్మిల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాపులను హక్కును చేర్చుకున్న చరిత్ర కాంగ్రెస్ దేనని.. కాపులకు పూర్తి న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆమె అన్నారు. కాపు జేఏసీ బలపరిచిన 12 తీర్మానాలకు వైఎస్ షర్మిల సంపూర్ణ మద్దతు తెలియజేశారుకాపు జేఏసీ బలపరిచిన తీర్మానాలు ఇవే1)కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని

2) సమస్యల పరిష్కారంకోసం దశలవారి ఉద్యమం జిల్లా,డివిజన్,మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు

3)రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని

4)కృష్ణా జిల్లాకు,ఐకాన్ బ్రిడ్జ్ కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారిపేరు నామకరణం చెయ్యాలి, కృష్ణదేవారాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలి.

5)కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలి

6)హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి

7)కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ,నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి

8)కాపు ఉద్యోగస్తులకు పోలీస్,రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో పోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ఉద్యోగుల అణచివేత పై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

9)రాష్ట్ర విభజన నేపద్యం లో తెలంగాణనుండి ఏపీ లో కలిసిన 7 ముంపు మండలాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని

10.యం.యస్.యం.ఇ.లో యస్.సి,యస్.టి,బి.సి,మైనారిటీమహిళలకు ఇచ్చే సబ్సిడీ 40శాతం కాపు,తెలగ,బలిజ,ఒంటరి మహిళల అమలు పనిచేయాలని.ఓ.యం.యస్22నుసవరించాలని.

11)రాజధాని ఆమరావతి లో కాపు భవనానికి 5 ఎకారాలు కేటాయించాలి. 12) స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు, కృష్ణదేవరాయలు బారీవిగ్రహలను ఆమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలి కోరారు.ఈ కార్యక్రమం లో జే ఏ సి నాయకులు ఆకుల శ్రీనివాస్,నరహరి శెట్టి నరసింహారావు,కొండి శెట్టి రాజేంద్ర,సుంకర సాంబశివరావు (అల్లుడు),గంటా సాయి వర ప్రసాద్,చందు భావ నారాయణ,మాసా బత్తుల శ్రీనివాస్,మిరియాల శ్రీనివాసరావు,జొన్నా రాజేష్,శశి భూషణ్,పేర్ని దామోదర్,అలా తారక రామారావు,ఓటుకోలు మార్కండేయులు,తన్నీరు శివ శంకర్,లంకారంబాబు,ఆకుల తిరుమల రావు లు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.



పొలిటికల్ పవర్ %ఒ% ఎన్ వి ఆర్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో యర్ర నాగరాజు రెడ్డి. ! ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని అధికారులు అభివృద్ధికి నోచుకోని చిట్కుల్ గ్రామ హై స్కూల్ ప్రాంగణం, ప్రశ్నించిన వైయస్సార్సీపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు,,, సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో గల హైస్కూల్లో రెండు రోజులుగా కురుస్తున్న వానలో పాఠశాలను సందర్శించిన వైఎస్ఆర్సీపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వానలు నేపథ్యంలో హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా బురద మయంగా మారి విద్యార్థులను ఇబ్బందిగా మారిందని గతంలో కూడా విద్యార్థులు చదువుకోవడానికి గదులు లేక ఎంతో ఇబ్బంది పడ్డ విషయాలను ఎంఈఓ కి తెలియచేస్తే స్థానిక గూడెం మహిపాల్ రెడ్డి . స్పందించి అదనపు గదులు నిర్మించడం జరిగిందని గుర్తుచేస్తూ విద్యార్థులు వర్షం పడితే వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి పాఠశాల ఆవరణలో సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని డప్పు రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేశారు కొసమెరుపు ఏంటంటే హైదరాబాద్ మహా నగరానికి కోతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే ఎక్కడో అడివిలో మారుమూల గ్రామాల్లో ఉండే పాఠశాలల పరిస్థితి ఏంటి ఎంతకాలం ఈ పరిస్థితి ఎప్పుడు ఇది మారేది ఎన్నటికీ తరతరాలు మారిన తలరాతలు మారవు అన్నట్లుంది పేదవాడి పరిస్థితి ఇది ఇలాగే కొనసాగుతుందా వేల కోట్లు విద్యావ్యవస్థ ప్రతి సంవత్సరం కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో కోకొల్లలు కనీస సౌకర్యాలు లేవివి



# విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**


పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు శు క్రవారం మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల సందర్శించారు. గ్రామానికి చెందిన సయ్యద్ గూడ్సా అనే వ్యక్తి విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేసేందుకు ముందుకు రాగా ఇట్టి




విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని అందించేందుకు ముందుకు వచ్చిన దాత గుడ్సా ను కలెక్టర్



గుడ్సా, మహేష్ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ప్రశంసించారు.







కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై, వాటిని పంపిణీ చేసి దాతను అభినందించారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడంతో మహేష్ అనే స్థానిక యువకుడు వ్యాయామ శిక్షణ ఇస్తుండడంతో అతన్ని కూడా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు పాఠశాలలో గొప్ప సదుపాయాలు ఉన్నాయని, పాఠశాల చాలా బాగుందని అభినందించారు. దాతలు సహకారంతో పాఠశాల అభివృద్ధి చేశారు కాబట్టి విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఫలితాలు తెచ్చుకొని గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. దాతలు ఎంతో శ్రమించి పాఠశాలను ఈ విధంగా అభివృద్ధి చేశారు కనుక ఈ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ గుర్తు చేశారు.

అభినందించారు.

పాఠశాలలో ఈ సంవత్సరం 100.శాతం విద్యార్థులు పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా వెనుకబడిన విద్యార్థులు ఉంటే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి సామర్థ్యాలను పెంపొందింప చేయాలన్నారు. విద్యార్థులు గణితంలో మెలుకువలు నేర్చుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి గణితంలో పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు.

పాఠశాలలో కంప్యూటర్ ఆధారంగా విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ గ్రామానికి చెందిన విద్యార్థులు కూడా దాతలు చేస్తున్న సహకారాన్ని గుర్తుపెట్టుకొని భవిష్యత్తులో తాము కూడా ఇతరులకు సహాయం చేయవలసిన సమయం వచ్చినప్పుడు తప్పనిసరిగా ముందుండాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో మంచి మొక్కలు నాటి పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను వింటూనే, వ్యక్తిగత పరిశుభ్రతను కూడా అలవర్చుకోవాలని గుర్తు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల పరిశుభ్రతను కూడా కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన దాతను ఎస్పీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మోహన్, ఎంపిడివో, ఇతర ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ (ఏ 1) తరగతులు

## వనపర్తి జిల్లా గ్రామీణ విద్యలో కొత్త శకం, విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ,




పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ (ఎ1) తరగతులు నిర్వహించి, వనపర్తి జిల్లా గ్రామీణ విద్యలో కొత్త శకం గా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారంప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అయా సబ్జెక్టులపై పట్టు సాధించి భయం వదిలేస్తే ఇక జీవితంలో వెనుకంజ వేయరనే విషయాన్ని గ్రహించి ప్రాథమిక పాటశాల స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచేందుకు సబ్జెక్టు పై అవగాహన పెంచి భయాన్ని పోగొట్టేందుకు ఆధునిక పద్ధతుల్లో డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం తెలంగాణాలోని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పెన్ (పెన్) పర్మేనేంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ను కేటాయించడం గమనార్హం. ముందుగా పాటశాలలో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో ఎవరైతే విద్యలో వెనుకబడి ఉన్నారో అలాంటివారిని గుర్తించి వారికి కంప్యూటర్ ద్వారా ఆర్టిఫిషియల్ (ఎ 1) విద్యను అందిస్తున్నారు. ఇందులో భాషా సబ్జెక్టులతో పాటు లెక్కల సబ్జెక్టు బోధించడం జరుగుతుంది. కంప్యూటర్ ముందు కూర్చునే విద్యార్థి ఏ విద్యార్థికి ఆ విద్యార్థి తన పెన్ నెంబరుతో లాగిన్ అయి సబ్జెక్టు ఎంపిక చేసుకుంటే కంపూటర్ విద్యా బోధనా ప్రారంభిస్తుంది. ముందుగ కంప్యూటర్ ఒక ప్రశ్నను సందిస్తుంది అది విద్యార్థి పరిష్కరిస్తే ముందుకు వెళ్లి మరో ప్రశ్నను సందిస్తుంది. ఒకవేళ ప్రషకు సమాధానం తప్పు చెప్పిన, లేదా విద్యార్థి చేయలేకపోయినా కంప్యూటర్ విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఇంకా చిన్న ప్రశ్న సందిస్తుంది విద్యార్థికి సులువుగా అర్థమయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నాడో ఆటోమేటిక్ గా తదుపరి క్లాస్ కు నిక్షిప్తం చేసుకుంటుంది. తదుపరి క్లాస్ లో అక్కడి నుండి ప్రారంభిస్తుంది. దీనిద్వారా విద్యార్థికి సులువుగా అర్థం కావడమే కాకుండా విద్య పట్ల కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల మంచి పట్టు సాధిస్తారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాటశాలలు, ప్రాథమిక పాటశాలలు ఒకే చోట ఉన్న 23 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక మౌలిక సదుపాయాలతో కంప్యూటర్ ఆధారిత తరగతులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మూడో తరగతి నుంచి 5 తరగతి వరకు చదువుతున్న 471 మంది విద్యార్థులు ఆర్టిఫిషియల్ విద్యను రోజుకు 30 నిమిషాల పాటు ప్రత్యేక తరగతి ద్వారా నేర్చుకుంటున్నారు. దీని వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వారు క్లాస్‌రూమ్ లో మనోధైర్యంతో పాల్గొంటున్నారు. ముఖ్యంగా తనపట్ల తనకు నమ్మకాన్ని పెంపొందించుకొని చదువు పట్ల భయాన్ని దూరం చేసుకుంటున్నారు. ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వానికి విద్యా రంగంపై ఉన్న నిబద్ధతకు, ప్రత్యేక దృష్టికి ఉదాహరణగా నిలుస్తోందని,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విశేష పాత్ర పోషిస్తున్నారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక పాటశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ అందించి




విద్యార్థులకు ప్రతిరోజూ ఎ.ఐ. విద్యా బోధన జరిగే విధంగా క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ సెట్ ఇతర మౌలిక సదుపాయాల్నిఅందజేసి ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రుల స్పందనఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని గమనించిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చదవడంలో వెనుకబడిన తమ పిల్లలు ఇప్పుడు పాఠశాలలో ఆసక్తితో పాల్గొంటున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ విద్య నేర్పిస్తుండటంతో గ్రామంలో ఇప్పటిదాక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.



# జిల్లాలో పామ్ ఆయిల్ సాగును మరింత విస్తరించేందుకు రైతులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. వనపర్తి జిల్లాలో పామ్ ఆయిల్ సాగును మరింత విస్తరించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు పామాయిల్ ప్రీ యూనిక్ కంపెనీ వారితో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. పామ్ ఆయిల్ సాగు ఒక్కసారి చేస్తే దాని లాభాలు రైతులకు30సంవత్సరాలపాటు ఆర్జించవచ్చని, ఈ పంటను పశువులు మేయడం కానీ దొంగతనం చేయడం లాంటివి జరగదని, పంటలు సాగు చేసి రైతులు లాభాలు ఆర్జిస్తూ హాయిగా ఉండవచ్చు అన్నారు. పామాయిల్ సాగుకు రైతుకు మొదటి సంవత్సరము ఎకరాకు 38 వేల రూపాయలు



భారతదేశంలో ఇప్పటి వరకు తగినంత పామాయిల్ సాగు లేకపోవడంతో మలేషియా తదితర దేశాల నుండి లక్షల కోట్ల రూపాయలతో దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ పంటకు భవిష్యత్తులోను డిమాండు పెరుగుతుంది తప్ప ఉందని రైతులు ఎవరు ఆందోళన చెంది ముందస్తుగా అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయవద్దని సూచించారు. ఎరువుల కొలతలు లేకుండా ఉండేందుకు ఇప్పటికే పర్యవేక్షణ అధికారులను నియమించడం జరిగిందని









సబ్సిడీరూపంలోఅందజేయడం జరుగుతుందన్నారు. మరుసటి సంవత్సరం నుంచి పంట వచ్చే నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి అంతర్పంట సాగు కొరకై 4200 చొప్పున రైతుకు పరిహారంగ ఇవ్వడం జరుగుతుందన్నారు.

నాలుగు సంవత్సరాల తర్వాత పంట కోతలు ప్రారంభమైన వెంటనే మొదటి సంవత్సరం ఎకరాకు మూడు నుంచి నాలుగు టన్నులు ఇలా క్రమేడా పది సంవత్సరాల వరకు పెరుగుతూ సంవత్సరానికి 12 నుంచి 14 టన్నుల వరకు దిగుబడి 30 సంవత్సరాల వరకు వస్తుందన్నారు.

ప్రస్తుతం మార్కెట్ లో టన్నుకు రూ. 17,463 ధర పలుకుతుందన్నారు. దీనిప్రకారం రైతు ఒక సంవత్సరానికి ఎకరాకు రూ. 180000 లు ఆర్జిస్తాడని వివరించారు. పామాయిల్ అనేది ఆయిల్, సౌందర్య సాధనాలు, తినే పదార్థాలు తదితర అనేక పదార్థాల తయారీలో వాడతారని, ఎన్నటికీ తగ్గదన్నారు. అందువల్ల వనపర్తి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించి పామాయిల్ పంట సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందని త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు.

వనపర్తి జిల్లాలో 15,438 ఎకరాల్లో పామాయిల్ సాగుకు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు కేవలం 5522 ఎకరాల్లో మాత్రమే సాగు అవుతుందన్నారు. అందువల్ల లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి మండల వ్యవసాయ, ఉద్యానవన అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు రైతులతో మాట్లాడి అవగాహన కల్పించి ఒక్కొక్కరు 50 ఎకరాలు చొప్పున సాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని బాధ్యతలను అప్పగించారు. జిల్లాలో యూరియా డి ఏ పి ఎరువులకు ఎలాంటి లోటు లేదు – జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ, వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు యూరియా గానీ డిపి గానీ అవసరమైన మేరకు అందుబాటులో వివరించారు. ప్రతి ఫర్టిలైజర్ డీలర్ షాప్ బయట ఎరువులకు సంబంధించిన స్టాక్ బోర్డు ధర వివరాలు తో కూడిన బోర్డు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అలా బోర్డు పెట్టని డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

దీనిపై వ్యవసాయ అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని బోర్డ్ పైన ఉన్న స్టాకు షాపులో ఉన్న నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఏదైనా పిఎసిఎస్ లో ఎరువుల నిల్వలు తగ్గినట్లయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, ప్రి యూనిక్ జూనియర్ మేనేజర్ రాజేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, టి. ఎ లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ చేతుల మీదుగా భూ భారతి పట్టా అందజేత

పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్‌రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తు దారులకు సోమూర్ గ్రామానికి చెందిన హన్మంత్ వార్ శివ నంద, ఎబిత్వర్ పూల లబ్ధిదారులకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి గారి చేతుల మీదుగా మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం భూ భారతి రెవెన్యూ పట్టా హక్కు పత్రాలను అందజేశారు. పట్టా హక్కులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, గిర్దవార్ శంకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి సీజ్ ఆలస్యంగా వెలుగులోకి ఘటన

## అశ్వారావుపేట లక్ష్మి నర్సింగ్ హెూం పై జిల్లా వైద్యాధికారి వేటు

## ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఏంహెచ్ఓ

.

పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వారావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూలై 24అశ్వారావుపేట పట్టణంలో బండి సుబ్రమణ్యం నగర్లో గత 40సంవత్సరాలుగా నడపబడుతున్న లక్ష్మి నర్సింగ్ హెూం(నాగేశ్వరరావు గారి హాస్పటల్)పిలువబడే ఆసుపత్రిపై వేటు పడింది. అనుమతులు లేకుండా నడపబడటం వల్ల డిస్ట్రిక్ హెల్త్ మెడికల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అనుమతులు లేవు అని నిర్ధారించి సీజ్ చేశారుడిఏం హెచ్ఓ జయలక్ష్మి వివరణ కోరగా..రిజిస్ట్రేషన్ లేకుండా అనుమతులు లేకుండా హాస్పటల్ నడుపుతున్నట్లు మా తనిఖీల్లో నిర్దారణ అయ్యింది అందుకే అండర్ క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం మేము చర్యలు తీసుకున్నాం అని తెలిపారు.





# జర్నలిస్ట్ లకు ఎయిమ్స్ లో ఉచిత వైద్యం చెయ్యాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో టి.యుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్. పొలిటికల్ పవర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం డిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు హెల్త్ కార్డులు( %జీఎూ%) కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని, అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదాపు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) లో, ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక




వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రితో భేటీ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, ఐ జే యూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ అధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బా సురేశ్ పాల్గొన్నారు.

# పిర్జాదిగూడలో బత్తిని ఉషారాణి సోమేశ్ గృహంలో వికసించిన బ్రహ్మ కమలం పుష్పం

పిర్జాదిగూడ: 25 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలనీ బత్తిని ఉషారాణి సోమేష్ గృహంలో వికసించిన బ్రమ్మకమలం పుష్పం,వరుసగా రెండు రోజులు నుండి వికసిస్తున్నా బ్రమ్మకమలం ,బ్రమ్మకమలం అనేది ఒక అరుదైన పుష్పం, ఇది హిమాలయ ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనిని ఉత్తరాఖండ్ రాష్ట్ర పుష్పంగా కూడా పరిగణిస్తారు. ఇది పౌరాణిక మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. బ్రహ్మ కమలం రాత్రి సమయంలో వికసిస్తుంది మరియు తెల్లని రేకులతో అందంగా ఉంటుంది. బ్రహ్మ కమలం సంవత్సరానికి ఒకసారి మాత్రమే వికసిస్తుంది మరియు రాత్రిపూట మాత్రమే వికసించి, ఉదయానికి వాడిపోతుంది. ఇది హిమాలయ పర్వత ప్రాంతాలలో, ఉత్తరాఖండ్, నేపాల్, టిబెట్ మరియు చైనాలో



పెరుగుతుంది. బ్రహ్మ కమలం హిందూ మతంలో పవిత్రమైన పుష్పంగా పరిగణించబడుతుంది. దీనిని లక్ష్మీదేవి, సరస్వతి దేవి మరియు బ్రహ్మ దేవునితో ముడిపెడతారు. బ్రహ్మ కమలాన్ని బద్రీనాథ్ మరియు కేదార్‌నాథ్ ఆలయాలలో విష్ణువు మరియు శివుడికి సమర్పిస్తారు. నంద అష్టమి పండుగ సందర్భంగా, ఈ పుష్పం దేవాలయాలలో సమర్పించబడుతుంది. ఇది ఇంట్లో ఉంటే సంపద, ఆనందం మరియు శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు.



పొలిటికల్ పవర్



# సుపరిపాలనలో తొలి అడుగు సంబరాలు

పొలిటికల్ పవర్:గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలమేరకు.క్లస్టర్-4 నందు 18, మరియు 19వ వార్డు,యూనిట్ ఇన్చార్జి జక్కిశెట్టి పున్నారావుగారి ఆధ్వర్యంలోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి పట్టణం, ఇరికేపల్లి గ్రామం లో 78,79,80 బూత్ పరిధిలో 18వ,19వ వార్డులో డోర్ టు డోర్ ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి. గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావుచేస్తున్న అభివృద్ధి గురించి 18వ,19వ వార్డు ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాచేపల్లి పట్టణం, ఇరికేపల్లి గ్రామం లో 1,8వ,19 వ వార్డు లో కో-యూనిట్ ఇంచార్జ్ పాల్వాయి అచ్చిరెడ్డి, ఈద నర్సింహారెడ్డి, జంగా రామిరెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి నర్సి రెడ్డి78,79,80 బూత్ కన్వీనర్, పప్పుల రవీంద్ర, పత్రా విజయ్ ప్రభుదాసు బత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



# ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టేందుకు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో సమీక్షా సమావేశం

## బాన్సువాడ పోలీస్ స్టేషన్ సందర్శన, సిబ్బందికి మార్గ నిర్దేశం

## పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి

పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్ భారీ వర్షాల నేపథ్యంలో బాన్సువాడ ట్యాంక్‌బండ్ మరియు పి ఎస్ పరిధిలో మంజీర డ్యాం, గాంధారి పి ఎస్ పరిధిలో పెద్ద గుజ్జల్ తండా, సర్వాపూర్ వాగుల పరిశీలన.



జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐ పి ఎస్ శుక్రవారం బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరు/గైర్హాజరు సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు.సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని/ ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. హిస్టరీ షీటర్స్, పాత నేరస్తులపై నిరంతర నిఘా, నైట్ బీట్, పెట్రోలింగ్ కార్యకలాపాలలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచాలని, నేరాల నివారణకు మరియు ఛేధనకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ అధికారి యం రాజేష్ చంద్ర ఐ పి ఎస్ నిర్వహించారు ఈ సమీక్షలో బాన్సువాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి విట్టల్ రెడ్డి మరియు బాన్సువాడ టౌన్ రూరల్, బిచ్కుంద ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఆస్తి నేరాలను నియంత్రణ చేయడంలో సవాళ్లను పరిశీలిస్తూ నేరాల నివారణ కోసం జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేశారు అదేవిధంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బాన్సువాడ ట్యాంక్‌బండ్ మరియు పి ఎస్ పరిధిలో మంజీర డ్యాం గాంధారి పి ఎస్ పరిధిలో పెద్ద గుజ్జల్ తండా సర్వాపూర్ వాగులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పరిశీలించారు. వాగులు, వంతెనలు దాటి ప్రయాణించరాదని, సెల్ఫీలు తీసుకోవడం చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచనలు

ఇట్టి కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విట్టల్ రెడ్డి , బాన్సువాడ సబ్ డివిజన్ సిఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కన్సల్టెన్సీలకు గుడ్ బై.. ఇక మా వ్యూహాలు మావే: సజ్జల కీలక ప్రకటన

**ఎన్నికల వ్యూహాల కోసం ఇకపై బయటి ఏజెన్సీలపై ఆధారపడం**

**గతంలో పాలనపై దృష్టి పెట్టడంతో సంస్థాగత నిర్మాణంపై పెట్టలేకపోయాం**

**రాజకీయ ఎత్తుగడలు, ఫైఎత్తుల విషయంలో మేం బలహీనమే**

**వైఎస్సార్సీపీలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే నాయకుడు, మిగతావారంతా కార్యకర్తలే**

**విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించిన సజ్జల**




25 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ కార్యాచరణలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. ఎన్నికల సమయంలో బయటి ఏజెన్సీలు, రాజకీయ వ్యూహకర్తలపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో అలాంటి వాటికి తావుండదని ఆయన స్పష్టం చేశారు. ఇకపై పార్టీని క్షేత్రస్థాయి నుంచి సొంతంగా నిర్మించుకోవడంపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామని తెలిపారు.సజ్జల మాట్లాడుతూ, “గతంలో ఎన్నికల సమయంలో టాస్క్ ఫోర్స్ లాగా బయటి సంస్థలపై ఆధారపడటం జరిగింది. అయితే ఇకపై వాటి అవసరం లేదు. మాకు ఇప్పుడు కావాల్సినంత సమయం ఉంది. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టంగా నిర్మించుకుంటున్నాం. టెక్నాలజీని వాడుకుని, పార్టీ అధినేత సందేశాన్ని నేరుగా కార్యకర్తకు చేరవేసేలా కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందిస్తున్నాం,” అని వివరించారు. ఏడాదిలోగా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాలనపైనే అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగా దృష్టి పెట్టడం వల్ల సంస్థాగత నిర్మాణంపై అనుకున్నంతగా దృష్టి పెట్టలేకపోయామని సజ్జల అంగీకరించారు. ఈ కారణంగానే ఎన్నికల సమయంలో బయటి సంస్థల అవసరం ఏర్పడిందని పరోక్షంగా తెలిపారు.ఇదే క్రమంలో విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ, పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు ఎవరినో సంతృప్తి పరచడానికే మాట్లాడుతుంటారని అన్నారు. వైసీపీలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే నాయకుడని, తామంతా ఆయనకు మద్దతుగా పనిచేసే సైనికులం మాత్రమేనని స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి కోటరీలు లేవని, ఆ ఆరోపణలను ఆయన ఖండించారు.

# కుప్పంలో 250 కుటుంబాలకు అండగా చంద్రబాబు.. స్వయంగా దత్తత

**కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు**

**పేదరిక నిర్మూలన కోసం 'పీ4' కార్యక్రమం ప్రారంభం**

**ఈ పోరాటంలో తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములని వెల్లడి**

**'పీ4' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**

**దత్తత తీసుకున్న కుటుంబాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన**




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 250 కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ4' (ప్రజా-ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

శుక్రవారం సచివాలయంలో 'పీ4' కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన 'పీ4' లోగోను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు ముఖ్యమంత్రికి 'చ%ఞూఎమీఖుతీస్త్రుఖుతీంష్ట్రఱ%' (నేను మార్గదర్శిని) బ్యాడ్జ్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “దత్తత తీసుకున్న ఈ 250 కుటుంబాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాదే. వారి అభ్యున్నతి కోసం ఒక పక్కా ప్రణాళికను రూపొందిస్తున్నాం,” అని స్పష్టం చేశారు.

పేదరికంపై ప్రభుత్వం సాగిస్తున్న ఈ పోరాటంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు.గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేశామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో 'పీ4' కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, దేశానికే ఆదర్శంగా నిలిచేలా దీన్ని తీర్చిదిద్దుతామని చంద్రబాబు వివరించారు.






# రెండు సెంచరీలతో టెస్టుల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు తిలక్ వర్మ రెడీ



ఒకవైపు అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీతో శుభమన్ గిల్ నాయకత్వంలోని టీమిండియా ఇంగ్లండ్‌పై పోరాడుతుంటే.. మరోవైపు అదే ఇంగ్లండ్ గడ్డపై భారత యువ ఆటగాళ్లు సంచలనాలు సృష్టిస్తున్నారు. మొన్నటి వరకు టీ20ల్లో అదరగొట్టిన కుర్రాళ్లు ఇప్పుడు రెడ్ బాల్ క్రికెట్‌లోనూ అదరగొడుతున్నారు. తెలుగు తేజం తిలక్ వర్మ కౌంటీ క్రికెట్‌లో వరుస శతకాలతో అందరి దృష్టి ఆకర్షిస్తున్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టాక జట్టులో యువకుల ప్రాధాన్యత పెరిగింది. టీ20ను పూర్తిగా కుర్రాళ్లతో నింపేసిన గంభీర్.. టెస్టుల్లో కూడా యువ రక్తానికి అవకాశం ఇస్తున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ తర్వాత టీమిండియా టాప్ ఆర్డర్ కాస్త వీక్ అయింది. ఈ క్రమంలోనే సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌కు జట్టులో చోటు కల్పించినా పూర్తి స్థాయిలో ఫిట్ కాలేకపోయారు. ఇలాంటి సమయంలో జట్టులో చోటు సంపాదించేందుకు తిలక్ వర్మ శతవిధాల ప్రయత్నిస్తున్నాడు.కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్‌లో తిలక్ వర్మ హాంప్షైర్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. నాటింగ్‌హామ్ షైర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో తెలుగోడు శతకంతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నాటింగ్‌హామ్ షైర్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 578/8 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. హాంప్షైర్ జట్టు కూడా నాటింగ్‌హామ్‌కు గట్టి పోటీ ఇస్తోంది.
నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి దిగిన తిలక్ వర్మ 256 బంతుల్లో 13 ఫోర్లు, రెండు సిక్సర్లతో 112 పరుగులు బాదాడు. కౌంటీల్లో ఎంట్రీ ఇచ్చిన మొదటి ఎడిషన్‌లోనే సెంచరీల మోత మోగిస్తున్నాడు. వోర్సెస్టర్ షైర్‌పై 56, 47 పరుగులు చేసిన తిలక్.. ఎస్సెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 241 బంతుల్లో 11 ఫోర్లు, మూడు సిక్సర్లతో వంద పరుగులు చేశాడు. 22 సంవత్సరాల తిలక్ వర్మ ఇప్పటి వరకు భారత్ తరఫున 25 టీ20లు, నాలుగు వన్డేలు ఆడాడు. టీ20ల్లో రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలతో 49.93 యావరేజ్‌తో 749 పరుగులు నమోదు చేశాడు. ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ ఆడుతున్న తిలక్ 54 మ్యాచ్‌లలో 8 హాఫ్ సెంచరీలతో 1499 పరుగులు చేశాడు.

# ఐదేళ్లలో 21 సెంచరీలు,,,,సచిన్ రికార్డుకు అతి చేరువలో ఇంగ్లండ్ లెజెండ్ జో రూట్

ఇంగ్లండ్ దిగ్గజ ఆటగాడు జో రూట్ టెస్టు క్రికెట్‌లో తన హవా కొనసాగిస్తున్నాడు. ఎన్నో ఏళ్లుగా పదిలంగా ఉన్న రికార్డుల కోటను రూట్ కొల్లగొట్టేశాడు. అటు పరుగులు.. ఇటు సెంచరీలు ఒక్కో రికార్డును అధిగమిస్తూ రికార్డుల రారాజు సచిన్‌కు ఒక్క అడుగు దూరంలో నిలిచాడు. మాంచెస్టర్ వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పలు రికార్డులు నమోదు చేశాడు.జో రూట్ గడిచిన ఐదేళ్లలో ఏకంగా 21 టెస్టు సెంచరీలు నమోదు చేశాడు. 2021 నుంచి ఇప్పటి వరకు రూట్ టెస్టు క్రికెట్‌లో తన సత్తా చాటాడు. 2021లో ఆరు సెంచరీలు చేసిన రూట్, 2022లో ఐదు శతకాలు నమోదు చేశాడు. 2023లో మాత్రమే కేవలం రెండు సెంచరీలు చేశాడు. 2024లో అత్యధికంగా ఆరు సెంచరీలు బాదగా, ఈ ఏడాది భారత్‌తో జరుగుతున్న అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో రెండు శతకాలు నమోదు చేశాడు. లార్డ్స్‌లో ఒకటి, మాంచెస్టర్‌లో రెండోది.
టెస్టుల్లో 38వ శతకాన్ని నమోదు చేసిన జో రూట్.. ఓవరాల్‌గా నాలుగో స్థానంలో నిలిచాడు. శ్రీలంక మాజీ లెజెండ్ కుమార సంగక్కర కూడా 38 శతకాలు బాదగా.. అతనితో సరిమానంగా ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ 51 సెంచరీలతో టాప్ ప్లేస్‌లో ఉండగా, జాక్ కలిస్ 45, రికీ పాంటింగ్ 41 సెంచరీలతో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. భారత్‌పై జో రూట్‌కి ఇది 12వ శతకం. టెస్టుల్లో టీమిండియాపై అత్యధిక సెంచరీలు నమోదు చేసిన ఆటగాడిగా కూడా జో రూట్ రికార్డు సృష్టించాడు. రూట్ తర్వాత స్టీవ్ స్మిత్ 11 శతకాలు చేయడం విశేషం.ఫ్యాబ్ ఫోర్ ఆటగాళ్లలో ఎక్కువ టెస్టు శతకాలు నమోదు చేసిన ఆటగాడిగా కూడా జో రూట్ నిలిచాడు. రూట్ 38, స్టీవ్ స్మిత్ 36, విలియమ్సన్ 33, కోహ్లి 30 శతకాలతో ఉన్నారు. విరాట్ కోహ్లి టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా వన్డేల్లో కొనసాగుతున్నాడు. అన్ని ఫార్మాట్లలో చూస్తే ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లలో విరాట్ కోహ్లి 82 సెంచరీలతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. జో రూట్ 56 సెంచరీలు చేయగా, రోహిత్ శర్మ 49, కేన్ విలియమ్సన్ 48, స్టీవ్ స్మిత్ 48 శతకాలు నమోదు చేశారు.టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఈ ఒక్క రోజే ముగ్గురు ఆటగాళ్లను అధిగమించి జో రూట్ రెండో స్థానానికి ఎగబాకాడు. మాంచెస్టర్ టెస్టుకు ముందు ఆరో స్థానంలో ఉన్న రూట్.. ఈ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయడంతో రాహుల్ ద్రవిడ్ (13,288), జాక్ కలిస్ (13,289), రికీ పాంటింగ్ (13,378)ను అధిగమించి 13400కు పైగా పరుగులతో రెండో స్థానానికి వచ్చాడు. సచిన్ టెండూల్కర్ 15,921 పరుగులతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. సచిన్ రికార్డును బ్రేక్ చేయాలంటే ఇంకా 2500కు పైగా పరుగులు చేయాల్సి ఉంది.




# వైరల్ వీడియోకి రీల్ చేసిన సూర్యకుమార్ యాదవ్



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వీడియో ఒకటి నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆరా ఫార్మింగ్ పేరుతో ఇంటర్నెట్‌ను ఊపేసిన ట్రెండ్ సెట్ చేసిన వీడియోకు సూర్యకుమార్ యాదవ్ , భారత మహిళల క్రికెట్ జట్టు ఆఫ్ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ కలిసి డ్యాన్స్ చేస్తూ రీల్ చేశారు. అయితే ఆ వీడియో పోస్ట్ చేసిన వెంటనే సూర్యకుమార్ యాదవ్ మళ్లీ డిలీట్ చేశాడు. ఇండోనేషియాకు చెందిన 11 ఏళ్ల రయ్యాన్ అర్కన్ డికా అనే బాలుడు బోట్ రేసు సందర్భంగా అతని స్టయిల్‌లో డాన్స్ చేశాడు. దాంతో ఆరా ఫార్మింగ్‌తో ఆ డ్యాన్స్ ట్రెండింగ్‌గా మారింది. ఆ బుడ్డోడు స్టయిల్, హావభావాలు అన్నీ ఇంటర్నెట్‌ను ఊపేస్తోన్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు ఆ డ్యాన్స్ మూమెంట్స్‌తో స్టెప్పులేస్తూ ఫుల్ ట్రెండింగ్‌లోకి తెచ్చారు. టీమిండియా క్రికెటర్లు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాంక పాటిల్ ఇద్దరూ కలిసి ఓ మూవింగ్ కార్టుపై ఈ మూమెంట్స్ చేశారు. వాళ్ల ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్, స్టెప్పులు అన్నీ చాలా సరదాగా ఉన్నాయి. అయితే ఈ వీడియో వైరల్ అయిన కొద్దిసేపటికే సూర్యకుమార్ యాదవ్ ఆ రీల్‌ను డిలీట్ చేశాడు. స్కై ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్‌లో కూడా ఆ వీడియో కనిపించడం లేదు.ఐపీఎల్ తర్వాత సూర్యకుమార్ యాదవ్ జర్మనీలోని మునిచ్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. ఇంగ్లండ్ నుంచి జర్మనీ వెళ్లిన సూర్య కొద్ది రోజులు హాస్పిటల్‌లోనే ఉన్నాడు. సర్జరీ పూర్తయిన తర్వాత సూర్య కొద్ది రోజులు ఇంగ్లండ్‌లో ఉండి.. ఇప్పుడు బెంగళూరులోని బీసీసీఐ ఎక్సలెన్స్ సెంటర్ రిహాబ్‌కు వచ్చాడు. ప్రస్తుతం వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్న సూర్యకుమార్ యాదవ్.. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే అక్కడ నుంచి బయటకు రానున్నాడు.సూర్యకుమార్ యాదవ్ మూడు సంవత్సరాల్లో మూడు సర్జరీలు చేయించుకున్నాడు. 2023లో యాంకిల్ సర్జరీ, 2024లో హెర్నియా తర్వాత ఇప్పుడు స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ చేయించుకున్నాడు. 2026 టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్‌పై పూర్తి దృష్టి ఉంచి ఈ సర్జరీ చేయించింది.

# రికీ పాంటింగ్‌ను దాటి టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రికార్డు

భారత్‌తో జరుగుతోన్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. 15,291 పరుగులతో సచిన్ టెండూల్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ 200 మ్యాచ్‌లు ఆడి 51 శతకాలతో ఈ పరుగులు పూర్తి చేశాడు.168 మ్యాచ్‌లు ఆడి 41 శతకాలతో 13,378 పరుగులతో ఇప్పటి వరకు రికీపాంటింగ్ రెండో స్థానంలో ఉన్నాడు. తాజాగా జో రూట్ ఆయనను మూడో స్థానంలోకి నెట్టేశాడు. జో రూట్ 157 మ్యాచ్‌లు ఆడి 38 శతకాలతో 13,379 పరుగులు చేశాడు. జాక్వెస్ కలిస్ 13,289 పరుగులతో నాలుగో స్థానంలో, రాహుల్ ద్రావిడ్ 13,288 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నారు.ప్రస్తుతం మ్యాచ్ జరుగుతోన్న ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో 1,000 పరుగులు పూర్తి చేసిన మొదటి ఆటగాడిగా జో రూట్ రికార్డు సృష్టించాడు. జో రూట్ పేరిట మరికొన్ని ఇతర రికార్డులు కూడా ఉన్నాయి.జో రూట్ అత్యధిక మ్యాచ్‌లలో (64) ఇంగ్లండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇంగ్లండ్‌కు అత్యధిక మ్యాచ్‌లలో (27) కెప్టెన్‌గా విజయాలు అందించాడు. నాలుగో వికెట్‌కు రికార్డు స్థాయి భాగస్వామ్యంలో (454) భాగస్వామి అయ్యాడు. లార్డ్స్ మైదానంలో అత్యధిక పరుగులు (2,166), అత్యధిక టెస్టు సెంచరీలు (8) చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు (211) కూడా జో రూట్ పేరు మీదే ఉంది.



# 89 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన భారత జట్టు!



ఇంగ్లండ్ కెప్టెన్‌గా బెన్ స్టోక్స్ అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఒకే టెస్ట్ ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసి, అర్ధ శతకం సాధించిన మూడో ఇంగ్లండ్ కెప్టెన్‌గా చరిత్రలో స్థానం సంపాదించాడు. మాంచెస్టర్ వేదికగా భారత్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌లో 5 వికెట్లు (5/72) పడగొట్టిన స్టోక్స్, బ్యాటింగ్‌లో కూడా 66 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.
టెస్ట్ చరిత్రలో ఇదివరకూ కేవలం ఇద్దరు ఇంగ్లండ్ కెప్టెన్లు మాత్రమే బ్యాట్ %c% బాల్‌తో ఈ విధంగా రాణించగా, గత 89 ఏళ్లలో ఇదే తొలిసారి ఈ ఘనతను సాధించిన ఇంగ్లండ్ కెప్టెన్‌గా బెన్ స్టోక్స్ నిలిచాడు.ఇంతకు ముందు ఈ అరుదైన ఫీట్‌ను 1905లో నాటింగ్‌హామ్ టెస్ట్‌లో స్టాన్లీ జాక్సన్ (అజేయంగా 82 పరుగులు %c% 5/58 వికెట్లు), 1936లో బ్రిస్బేన్ టెస్ట్‌లో గబ్బీ అలెన్ (68 పరుగులు %c% 5/36) సాధించారు. ఇప్పుడీ జాబితాలో బెన్ స్టోక్స్ కూడా చేరారు.మ్యాచ్ పరంగా ఇంగ్లండ్ భారీ ఆధిక్యంలో ఉంది. 225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్, జో రూట్ 248 బంతుల్లో 14 ఫోర్లతో 150 పరుగులు పూర్తి చేయడంతో భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ 500 పరుగుల మార్క్‌ను దాటి, 157 పరుగుల లీడ్‌తో పైచేయి సాధించింది.

పొలిటికల్ పవర్



# ‘జన నయాగన్’ ఆడియో లాంచ్ అప్పుడేనా?

%కోలీవుడ్ స్టార్ విజయ్ యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ ‘జన నాయగన్’ వచ్చే ఏడాది జనవరిలో పొంగల్ ఫెస్టివల్ సందర్భంగా జనవరి 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లను తాకనుంది. స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే ప్రధాన పాత్రలో నటించిన ఈ హై-బడ్జెట్ ఎంటర్టైనర్ పై అంచనాలు ఉన్నాయి. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క ఆడియో లాంచ్ ఈవెంట్ ని డిసెంబర్ 27న నిర్వహించటానికి ప్లాన్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రం బాలకృష్ణ యొక్క భగవాంత్ కేసరి యొక్క అధికారిక రీమేక్ అని పుకారు ఉంది. తన రాజకీయ ప్రవేశానికి ముందు జన నయాగన్ విజయ్ యొక్క చివరి చిత్రాన్ని సూచిస్తుంది. హెచ్ వినోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచాండర్ సంగీత స్వరకర్తగా ఉన్నారు. ఈ చిత్రంలో పూజ హెగ్డే , బాబీ డియోల్ విలన్ మరియు మామిత బైజు, ప్రకాష్ రాజ్ మరియు గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటి సహాయక నటులతో సహా ఆకట్టుకునే తారాగణాన్ని కలిగి ఉంది. కె వెంకట్ నారాయణ తన కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును బ్యాంక్రోలింగ్ చేస్తున్నాడు.



# ‘వార్ 2’ ట్రైలర్ రిలీజ్



బాలీవుడ్ నటుడు హ్రితిక్ రోషన్ మరియు టాలీవుడ్ స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ యొక్క స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘వార్ 2’ పై భారీ అంచనాలు ఉన్నాయి. భారీ వ్యామోహం కారణంగా ట్రైలర్ యొక్క తెలుగు వెర్షన్ ట్విన్ తెలుగు రాష్ట్రాలలో 100 కి పైగా సినిమాల్లో విడుదలైంది. మరియు ట్రైలర్ అభిమానులను నిరాశపరచలేదు మరియు వారి అధిక అంచనాలను అధిగమించడంలో విజయం సాధించింది. వార్ 2 ట్రైలర్ వరుసగా హృతిక్ మరియు ఎన్టీఆర్ పోషించిన ఇద్దరు సైనికుల మధ్య తీవ్రమైన యుద్ధాన్ని ప్రదర్శిస్తుంది. భూమిపై, నీటిలో, మరియు ఆకాశంలో కూడా జరిగే ఉత్కంఠభరితమైన చర్య, భారతీయ తెరపై ఇంతకు ముందెన్నడూ చూడని దృశ్య కోలాహలం కోసం వారు ఉన్నారని అభిమానులకు భరోసా ఇస్తుంది. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అద్వానీ కూడా ఈ హై-ఆక్టేన్ యాక్షన్ చిత్రంలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమా వార్ కి సీక్వెల్ మరియు ఇది %=ఖీ% స్పై యూనివర్స్‌లో ప్రముఖ ఫ్రాంచైజ్. ఈ చిత్రం ఆగష్టు 14, 2025న తెలుగు, తమిళంలో, మరియు హిందీలో భారీగా ప్రపంచ విడుదల కోసం సన్నద్ధమవుతోంది. హాట్‌షాట్ బాలీవుడ్ చిత్రనిర్మాత ఆదిత్య చోప్రా ఈ భారీ బిగ్గీని నిర్మించారు. ప్రీతమ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ ఫస్ట్ పంచ్ విడుదల ఎప్పుడంటే...!

కోలీవుడ్ నటుడు ప్రదీప్ రంగనాథన్ లవ్ టుడే అండ్ డ్రాగన్ బ్యాక్-టు-బ్యాక్ సూపర్ హిట్స్ తో మంచి ఫారంలో ఉన్నారు. ఇప్పుడు, అతను తన తదుపరి చిత్రం లవ్ ఇన్సూరెన్స్ కొంపానీ (లైక్) తో కలిసి హ్యాట్రిక్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రానికి విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే దాని మొదటి పాట ధీమాతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రం సెప్టెంబర్ 18, 2025న తమిళం, తెలుగు, కన్నడ మరియు మలయాళంలో విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు ఈ సినిమా యొక్క ఫస్ట్ పంచ్ ని ఆగష్టు 1న విడుదల చేస్తున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసారు. ఈ సినిమాలో కృతి శెట్టి మహిళా ప్రధాన పాత్ర పోషిస్తుంది, మరియు %బాజీ% సూర్య, యోగి బాబు, గౌరి జి. కిషన్ మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో ఉన్నారు. నయనతార యొక్క రౌడీ పిక్చర్స్ సహకారంతో లలిత్ కుమార్ యొక్క సెవెన్ స్క్రీన్ స్టూడియో నిర్మించిన ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ గా రవి వర్మన్ ఉన్నారు. ఈ చిత్ర సంగీతాన్ని అనిరుద్ రవిచాండర్ స్కోర్ చేశారు.




# నారా రోహిత్ ‘సుందరకాండ’ ప్రమోషనల్ వీడియో రిలీజ్

నారా రోహిత్ హీరోగా నటిస్తున్న ‘సుందరకాండ’ ప్రమోషనల్ వీడియో విడుదలైంది. హీరో రోహిత్ జన్మదినం సందర్భంగా చిత్ర బృందం ప్రమోషనల్ వీడియో రిలీజ్ చేసింది. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుందని తెలియజేస్తూ పంచుకున్న వీడియో నవ్వులు పూయిస్తోంది. రిలీజ్ డేట్‌పై రోహిత్, నరేశ్, అభినవ్ చర్చ ఆసక్తికరంగా ఉంది. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వ్రితి వాఘని హీరోయిన్‌గా నటిస్తోంది.



# ‘ది ప్యారడైజ్’ లో ప్రముఖ నటి ముఖ్య పాత్ర

టాలీవుడ్ నటుడు నాని ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఒడెలాతో తన తదుపరి చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి మేకర్స్ ‘ది ప్యారడైజ్’ అనే టైటిల్ ని లాక్ చేసారు. ఈ చిత్రం యొక్క ప్రకటన వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది, ఇది చలన చిత్రం యొక్క నేపథ్యం మరియు స్కేల్ గురించి ఉత్సుకతను రేకెత్తిస్తుంది. 150 కోట్ల బడ్జెట్‌తో ది ప్యారడైజ్ షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాలో నటి స్వశిక ముఖ్య పాత్రలో నటిస్తున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో డ్రాగన్ తో హిట్ అందుకున్న బ్యూటీ కాయదు లోహర్ మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జ్యుయల్ మరియు రమ్య కృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతాన్ని అనిరుద్ రవిచందర్ ట్యూన్ చేశారు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్ ఆధ్వర్యంలో సుధాకర్ చెరుకురి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 27 మార్చి 2026న విడుదల కానుంది.




# యూట్యూబ్ ట్రేండింగ్ లో ‘హ్రిదయాపూర్వం’ టీజర్

మోలీవుడ్ నటుడు మోహన్ లాల్ ఫుల్ ఫారంలో ఉన్నారు. ఇటీవలే విడుదలైన నటుడి చిత్రాలు ఎల్2 ఎంపురాన్ మరియు తుడారం బాక్సఆఫీస్ వద్ద హిట్స్ గా నిలిచాయి. తాజాగా ఇప్పుడు నటుడు తన తదుపరి సినిమని సత్యన్ ఆంథిక్కాడ్ దర్శకత్వంలో ప్రకటించారు. ‘హ్రిదయాపూర్వం’ అనే టైటిల్ ని మూవీ మేకర్స్ ఈ చిత్రానికి లాక్ చేసారు. ఇటీవలే మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క టీజర్ ని విడుదల చేసారు. తాజాగా ఇప్పుడు ఈ సినిమా టీజర్ ట్రేండింగ్ వన్ పోసిషన్ లో ఉన్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడెక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. సిజ్లింగ్ నటి మలవిక మోహానన్ ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. సంగిథ, సిద్దిక్, సంగీత ప్రతప్, నిషన్, లాలూ అలెక్స్, మరియు జానార్ధనన్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి అఖిల్ సత్యన్ స్క్రిప్ట్ రాశాడు, జస్టిన్ ప్రభాకరన్ సంగీత స్వరకర్తగా ఉన్నారు.

